# బలిదానం



— కుమారి గిరిజా శంకర్ —

సన్నాయి మృదు మధురంగా మెలికలు తిరుగుతూంది పెళ్ళి పందిట్లో. పచ్చని తోరణాల వెలుగులో, ట్యూబ్‌లైట్ల కాంతిలో దేదీప్య మానంగా వెలిగిపోతూంది కళ్యాణమండపం

మంటపానికి అలంకరించబడిన మల్లెలు, గులాబిల దండలు తమ సువాసనలు వెదజల్లుతూ వచ్చే అతిథులకు స్వాగతాలు పలుకుతున్నాయి.

ఎక్కడ చూసినా సందడి. పట్టు చీరల రెపరెపలు. అత్తరు పన్నీరుల ఘుమ ఘుమలు. తన ప్రతిభను తాను చూసుకుంటూ, అలవాటు పడిన కంఠంతో గబ గబా మంత్రాలు చదివేస్తున్నాడు. పురోహితుడు తను తొందరపడుతూ, ప్రక్కవాళ్ళను తొందర పెడుతూ

తన స్నేహితులు వేస్తున్న 'జోక్సు' కు నవ్వు కుంటూ కొన్ని గంటలలో తనది కాబోతున్న అపరంజిబొమ్మను తలచుకొంటున్న పెండ్లికొడుకు కండ్లలో వింతకాంతి కదలాడింది

అవును, అక్షరాలా అపరంజి బొమ్మ.

ముత్తయిదువలు అలంకరించుతుంటే, ఏభావమూ లేని బొమ్మలా కూర్చుని వుంది కవిత.

"ఏం వదినా! అయిందా యిక్కడ పని. ఇక పందిట్లోకి పద" అంటూ వచ్చింది మహాలక్ష్మమ్మ.

"ఏమిటే కవితా, అలా వున్నావు? అలసటగా వుందా? ఇంకా టైముందికదా. అలా మంచంమీద పడుకో. కాసు సేపు కాని. పదండర్రా పిల్లలూ అది పడుకుంటుంది కాసేపు" అంటూ అందర్నీ బయటకు పంపి, కూతురువైపు ఆప్యాయంగా చూస్తూ, తలుపు దగ్గరికు వేసి, హడావుడిగా వెళ్ళిపోయింది మహాలక్ష్మమ్మ.

కళ్ళెత్తి అద్దంలో చూసుకుంది కవిత.

విశాలమైన ఫాలభాగం పైన తీరుగా వంగిన కనుబొమ్మలమధ్య కళ్యాణతిలకం వెలిగిపోతూంది పచ్చని బుగ్గమీద నల్లని చుక్క. తల నిండుగా మల్లెలు. పొడవాటి మల్లెల జడ. కంఠాన మెరిసి పోతున్న ఆభరణాలు. చేతుల నిండుగా గాజులు సన్నని నడుమును మరింత సన్నం చేస్తున్న వడ్డాణం. ముద్దులొలికే పాదాలకు ఎఱ్ఱని పారాణి

నవ్వుకొంది కవిత ఎన్నాళ్ళో ఎదురుచూసింది ఆ రోజు కొరకు. పచ్చని పెళ్ళి పందిట్లో, బంధు వర్గాల దీవెనలతో తన జీవిత భాగస్వామికిఅంకితం అయిపోతుంది తను.

ఎంత చక్కని జంట! అని ఈర్ష్యపడే, యువ హృదయాలను ఊహించుకుంటూ సిగ్గు బరువుతో తల వంచుకుంటుంది తను అతని ప్రక్కన. జన్మజన్మలకు విడిపోని బంధాన్ని సూచిస్తూ తమ కొంగులను ముడివేస్తాడు పురోహితుడు.

తన చేయి పట్టుకున్న అతనివెంట ఏడడుగులు నడుస్తుంది ఇది ఏ జన్మకు విడిపోని బంధం అంటూ తనమెడలో మూడుముళ్ళు వేస్తాడుఅతను వెయ్యేళ్ళు వర్ధిల్లమని దీవించి,అక్షింతలు వేస్తారు ముత్తయిదువలు.

అగ్ని సాక్షిగా తాను మరొకరి సొత్తు అయి పోతుంది. ఇది ఎన్ని నాళ్ళుగానో తాను కలలు గంటున్న సుమధుర స్వప్నం అది నిజమై ఈ నాడు తన కళ్ళముందు నిలిచింది.

కళ్ళు మూసుకున్న ఆమె మనోనేత్రంముందు ఏదో దృశ్యం కదలాడింది.

మల్లెల పందిటిలో బంధు వర్గాల సమక్షంలో తలవాల్చుకు కూర్చున్న తను. తన ప్రక్కన— ఎవరు?— లీలగా కనిపించే ఆ వ్యక్తి ఎవరు?

ఉలిక్కి పడింది కవిత. అవును. తనమనస్సును తను మోసం చేసుకోలేదు. తాను ఎన్ని నాళ్ళ గానో నెరవేరాలని కలలుగంటున్న ఈ సంబరం అంతా ఆ వ్యక్తితోనే. తన ప్రక్కన అతను కానప్పుడు ఈ పెళ్ళికి అర్థం ఏమిటి?

అసహనంగా పక్కమీద వాలిపోయింది కవిత. మరచి పోవాలని చేసిన ప్రయత్నంలో అను క్షణం అతన్నే తలచుకోవడంతో మరింత చేరువ అయిన అతను ఆమె మనస్సులో నిండుగా నిండి పోయాడు.

నిజానికి అతనిని తలవని క్షణం ఏదీఆమెకు? అతన్ని మరచిపోవాలని విశ్వ ప్రయత్నంచేస్తూ, మరచి పోయానని తనకుతాను నచ్చ చెప్పుకుంది. కానీ, అది తనకు సాధ్యంకాని పని అని తెలిసి పోయింది నెమ్మదిగా లేచి తన పెట్టెనుండి ఒక ఫోటో తీసి గుండెమీద పెట్టింది.

నవ్వుతున్నాడు ఆనంద్.

పెదవుల మీద నాట్యమాడే చిరునవ్వు ఎదుటి వారిని మంత్రించి నట్టున్న చూపులు. విశాలమైన నుదుటి మీద ఆడుకుంటున్న ఉంగరాల జుట్టు. అతని కళ్ళల్లోకి చూస్తుండి పోయిన కవిత మన సులో ఏవో జ్ఞాపకాలు సుళ్ళు తిరుగుతూ ఆమెను గతంలోకి లాక్కుపోయాయి.

* * *

ఆనందమో, దుఃఖమో అర్థంకాని విధంగా కవిత కళ్ళవెంట నీరు కారిపోతూంది

'కవితా! ఏమైంది నీకు. నేనేమైనా తప్పుగా మాట్లాడానా? అయితే నీ మనస్సు అర్థం చేసి కోకుండా విన్నా. కోరుకున్నందుకు నన్ను క్షమించు. కాని, నాకు ఎలాంటి దురుద్దేశమూ లేదని నీ వర్థం చేసికుంటే చాలు" అంటున్న ఆనంద్ మొహం కళా హీనమైపోయింది

లేదు, ఆనంద్! లేదు అందరాని అదృష్టం ఎదురై నన్ను ఉక్కిరి బిక్కిరి చేస్తుంటే, నన్ను

# నిజమైన ఉగాది

—యం. ఉమాకాంత్

అవును!
నాకు తెలుసు!
ఈ ఉగాది నీ గుండెల్లో
ఆనందాన్ని చిందింపజేయటం లేదని తెలుసు
నీలో -
చైతన్యదీపాన్ని వెలిగింప జేయటం లేదని తెలుసు
నీ కన్నుల్లో -
కరిగిపోతున్న కాంతి
నీలో -
విరిగిపోతున్న భ్రాంతి -
'ఉగాది ఏం తెచ్చిందని
ఇక - ఏం తెస్తుంది'
వీధి దీపం క్రింద -
క్రీనీడని కౌగలించుకు పడుకున్న
నిర్భాగ్యుని కడుపులో బరువైన ఆకలి
నిట్టూర్చినట్టు -
నిట్టూరుస్తున్నప్పుడు -
నీలోని వేదనకేసి
శూన్యం -
జాలిగా చూస్తున్నప్పుడు -
అంతరంగంలో అణచుకున్న ఆవేదనాగ్ని
గుప్పున - పైకెగసినప్పుడు -
ఈ ఉగాది -
నీ ఆశలకు ఆనంద తోరణాల్ని కట్టలేకపోయి
నప్పుడు
నీలో - గడ్డకట్టిన చీకటిని కరిగింప జేయలేక
పోయినప్పుడు
నీవేదో "తృప్తి"లో మ్రగ్గుతున్నావని,
నిన్నేదో "ఉత్సాహం" ఆవరిస్తోందని
అనుకోవడం పూర్తిగా 'పొరబాటు'ని
తెలుసు!
'మర మనిషి' జీవితంలో కొత్త ఉద్వేగం
జనించదని తెలుసు.
కానీ!
నాకు తెలియనిదొకటుంది!
నీలో-
సల సల మరిగే నెత్తుటి కణాల్లోంచి
ఎప్పుడో -
ఆవేశం విజృంభిస్తుంది!
ఏ నిముషంలోనో -
అది మహా 'శక్తి' రూపం దాలుస్తుంది!
నీలో గడ్డకట్టిన చీకటిని
సాంతం పీలుస్తుంది!
విచ్ఛిన్నకరమైన శక్తుల్ని-
పూర్తిగా విచ్ఛిన్నం చేస్తుంది!
నీ ఆనందాన్ని -
ఆకాశాన్నంట జేస్తుంది!
ఆనాడే ఉగాది నీకు!
ఆ రోజే -
నిజమైన ఉగాది పండుగ నీకు!!!

---

నేను నిగ్రహించుకోలేకపోయాను.

నన్నొక జడ పదార్థంలాగా వేళాకోళం చేస్తుంటారు నా స్నేహితులు, అలాంటి నాలో ఏ మూలనో నిద్రాణమై వున్న మమతనూ, ప్రేమనూ మేల్కొలిపారు, మీరు పరిచయమైన క్షణాల్లో ఏమహత్యం ఉందో నాకు తెలియదు. కాని మొదటి సారిగా నా హృదయంలో చోటు చేసుకున్నారు మీరు. కవితా! అంటూ అందరూ పిలిచినా, ఎవరికీ అందని ఆప్యాయత ఏదో దొరికేది మీ పిలుపులో, నాకు. అయితే, ఒక ఆత్మీయుని గానే మిమ్మల్ని నా గుండెల్లో నిలుపుకున్నాను గానీ, పరిధులు దాటి నేనెన్నడూ ఆలోచించలేదు.

కానీ, ఈ నాడు మీరు ఆ అదృష్టాన్ని శాశ్వతం చేస్తానని అంటుంటే, సంతోషంతో నా హృదయం పొంగి పోయింది" అంటున్న కవిత కంఠం భావోద్వేగంతో కంపించింది.

"అయితే, ఈ కవితా రాణి, నా హృదయేశ్వరి అవటానికి అంగీకరించిందన్నమాట" అంటున్న ఆనంద్ మాటలకు ముఖమంతా రాగరంజితం కాగా, తలదించుకుంది. కవిత సిగ్గుగా.

* *

సింధు గర్భవతిలా మందంగా సాగిపోతోంది. కృష్ణవేణి నీలాల చీరకు జలతారు అంచుల్లా మెరుస్తున్నాయి చిన్న చిన్న కెరటాల అంచులు సూర్య కాంతికి.

తప్త హృదయాలను సేద తీర్చటానికా, అన్నట్లు మెల్ల మెల్లగా సాగి వస్తున్నాయి చల్ల గాలులు.

ముందుకు పరుగెడుతున్న కెరటాలు, అక్కడక్కడా రాళ్ళ గుట్టలు అడ్డురాగా కోపంతో పైకి ఎగిసి, చెదరిన ముత్యాలరాసుల్లా క్రిందికి రాలి పోతున్నాయి.

నది ఒడున చెట్టు క్రింద కూర్చున్న కవిత, దేవుడి ప్రసాదాన్ని అందించింది ఆనంద్‌కు మౌనంగా. ఆమె కళ్ళముందు అంతకు ముందు జరిగిన సంఘటనే కదలాడుతోంది.

ఎదుటవారిపాపాలను తనపాల వెలుగులతో కడిగివేస్తున్నట్లు ధవళ కాంతులతో ప్రకాశిస్తున్న అమరేశ్వర స్వామిముందు జంటగా నిలబడింది. తను ఆనంద్‌తో నిలువెత్తు లింగాకారం శ్వేత కాంతులీనుతూ భక్తుల మనస్సులను ఉత్తేజితం కావిస్తుంటే, భక్తి భావంతో, మనసునిండిపోగా చేతులు జోడించి కళ్ళుమూసుకుంది తను.

పూజ ముగించిన పూజారి దీవించాడు. "దీర్ఘ సుమంగళీభవ" అంటూ తమ జంటనూ ఏ నాటికీ విడదీయవద్దని ఆ పరమేశ్వరుని కోరుతూ పూజారి అందించిన ప్రసాదం అందుకొని బయటకు వచ్చేసింది ఆనంద్‌తో.

ఆ పూజారికేం తెలుసు తనకు ఇంకా పెళ్ళి

కాలేదని. ఇంకెంతో దూరంలేని ఆ రోజును తలచుకుంటుంటే. సూటిగా తలెత్తి ఆనంద్ వైపు చూడలేకపోతూంది కవిత.

"ఏమిటా తపస్సు! నీ ప్రక్కన నీ జీవి వున్నాడు. గుర్తుందా?" చిలిపిగా అంటున్న ఆనంద్, ఆమె కళ్ళలో కదలాడుతున్న భావాలను చదవగలిగాడు తేలిగ్గా.

ప్రసాదంతోపాటు ఇచ్చిన కుంకుమ తీసుకున్నాడు. ఒకచేతితో కవితను దగ్గరకు తీసుకొని వాత్సల్యం. అనురాగం పెనవేయగా. ఆమె నుదుట కుంకుమ దిద్దాడు కుదురుగా.

"భగవాన్! ఈ క్షణాలను శాశ్వతం చేయి" అనుకుంటున్న కవితను హృదయానికి చేర్చుకున్నాడు ఆర్ద్రంగా.

* * *

"ఏమిటి కవితా! క్లాసులో కలలు కంటున్నావ్. ఆనంద్ కూడా అదే అవస్థలో ఉన్నట్లున్నాడు. చూడు పాపం, ఎలా అవస్థ పడుతున్నాడో. అయినా ఎంకెన్నాళ్ళులే! ఇంకో పదిహేను రోజులే కదా! ఆ పైన తీరిగ్గా కలలు కనండి జంటగా" అంటున్న పద్మజ వైపు చురచురా చూసింది కవిత కోపం నటిస్తూ.

'అటెన్షన్ ప్లీజ్! అంటున్న లెక్చరర్ మాటతో గప్ చిప్ అయిపోయారిద్దరూ.

తరువాత పీరియడ్‌లో 'జువాలజీ లాబ్' వైపు నడుస్తూ, "నిజంగా నీవదృష్టవంతురాలివే కవితా! విన్ను కోరుకున్న వాడు నీ వాడు కావటం. మీ పెళ్ళికి, మీ ఇరువురి పెద్దలు ఒప్పుకోవటం, మీ కష్టాలు కనిపెట్టి త్వరలో ముహూర్తం పెట్టించేసి, 'లైన్ క్లియర్' చేయటం" ఇంకా ఏదో అనబోతున్న పద్మజ, కవిత వేయబోయే మొట్టికాయను తప్పించుకొని తుర్రునపారిపోయింది.

లాబ్‌లో 'షార్క్'ను 'డిసెక్ట్' చేస్తున్న అందరి చేతులూ ఒక్కసారిగా ఆగిపోయాయి. బయట ఒకటే గోల. అరుపులు. కేకలు.

ఏమిటో! ఏం జరిగిందో! ఎవరికీ అర్థం కాలేదు. స్తంభించిపోయినట్లు నిలబడ్డారు ఎక్కడి వారక్కడ.

మరు నిముషం పరుగెత్తారు బయటికి. అవి 'కెమిస్ట్రీ లాబ్' నుండి వస్తున్న ఆర్తనాదాలని గ్రహించటానికి ఎక్కువ 'టైమ్' పట్టలేదు వారికి.

అంతా పొగలు క్రమ్ముకుపోతూంది. లోపలి నుండి ఆర్తనాదాలు. రాగలిగిన వారు బయటకు వచ్చి పడుతున్నారు.

అప్పటికప్పుడే నిలువెత్తు మంటలు క్రమ్ముకున్నాయి.

ఆనంద్ అందులోనే వున్నాడని తెలుసుకున్న కవిత కుప్పలా కూలిపోయింది.

* * *

కన్నీళ్ళతో తలదిండు తడిసిపోగా వాస్తవానికి వచ్చింది కవిత. బరువెక్కిపోయిన హృదయాన్ని శాంతపరచుకోవటానికి ఆమెకు సాధ్యం కావటం లేదు.

తలతిప్పి చూసింది.

నవ్వుతున్నాడు ఆనంద్.

లేదు. నువ్వు చచ్చిపోలేదు ఆనంద్! నువ్వు చచ్చిపోలేదు. నా హృదయంలో నీవింకా జీవించే వున్నావు. నేను ఏ నాటికీ నీదాన్నే. అమ్మకూ, నాన్నకూ, తృప్తి కలిగించడానికి మరో పెళ్ళికి తల వూపినా. ఆ అస్యంగా తెలుసుకున్నాను నేనంటూ ఒకదాన్ని మిగిలి లేనని,

ఏనాడు నా గుండెల్లో విన్ను నింపుకున్నానో, ఏనాడు నీ చేతితో నా నుదుట కుంకుమ రేఖ దిద్దించుకున్నానో, ఏనాడు ఆ భగవంతుని సన్నిధిలో నీలో జంటగా నిలిచానో, ఆనాడే నీ అర్థాంగినయ్యాను.

నిలువెల్లా పెనవేసికున్న నీ గుండెలలో ఏనాడు పేద తీర్చుకున్నానో, ఆనాడే నన్ను నీకు అర్పితం చేసుకున్నాను.

శరీరంతో సంబంధం లేని యీ మనసు నీది. మనసుతో సంబంధం లేని యీ శరీరాన్ని మరొకరికి ఎలా ఒప్పగించను, ఆ శక్తి నాకు లేదు.

ఈ మనసు నీది. దానితో యీ శరీరంకూడా నీదే. అవి యీ జన్మకు నీకే దక్కాలి.

నీ మరణం మనల్ని వేరు చేసిందా? లేదు ఆనండి! నేనూ నీ దగ్గరకే వస్తాను. మనిద్దరినీ ఆ భగవంతుడు మరల ఎలా వేరు చేస్తాడో చూస్తాను.

తేలికపడిన హృదయంతో విశ్చలంగా లేచి నుంచుంది కవిత.

* * *

ఊహించటానికి మనసూ, శరీరమూ వేరే అయినా, ఒకదాని కిష్టంలేని పని మరొకటి చేయటానికి సిద్ధపడదేమో. మనసులేని శరీరంతో, శరీరంలేని మనసుతో బ్రతకగలిగిన గుండెధైర్యం అందరికీ వుంటుందా? ఆ రెంటికీ సమన్వయం కుదుర్చుకోలేక, ఆ సంఘర్షణకు బలైపోయి కొన్ని జీవితాలిలా రాలిపోవాల్సిందే!

కూతురి శిరస్సున దీపం వెలిగిస్తూ, కన్నీళ్ళతో అక్షింతల వర్షం కురిపిస్తున్నది మహాలక్ష్మమ్మ.

ఆ హృదయంలో సుళ్ళు తిరుగుతున్న ఘోషను ఎవరైనా వినగలిగితే, దానికర్థం ఇది—

"మనసును సరిపెట్టుకోలేక, ఇక్కడ లేని సుఖాన్ని వెతుక్కుంటూ వెళ్ళిపోయావు ఎక్కడికో. అక్కడైనా సుఖంగా వుంటే అంతేచాలు. మళ్ళీ జన్మంటూ వుంటే నీకి దానిలామాత్రం పుట్టకు.

వచ్చని పెళ్ళి పందిరిలో ప్రశాంతంగా నిదురపోతూంది, పెళ్ళి కూతురు కవిత.

— ఈశ్వక, కాకినాడ

“వసంతయామిని” తో “ఎదురుచూపులు”

